Visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం, 04 జూన్ 2024 , పేజీలు : 02

## చేనేత సమైక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చింతల శంకర్ నియామకం

**కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, జూన్ 3 :**
కామారెడ్డి జిల్లాకు చెందిన చింతల శంకర్ కు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున చేనేత పద్మ సమైక్య తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులుగా చింతల శంకర్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ నేత నియామక పత్రాన్ని జారీ చేశారు. జిల్లా కేంద్రంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న చింతల శంకర్ చెప్తున్నాట్లు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. అనంతరం చింతల శంకర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు ఇచ్చినందుకు కొండ రామ్మోహన్ కి, సుదర్శన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకాన్ని నిలబెట్టుకొని పద్మశాలి సమాజానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా వారి అండగా ఉంటు అందుబాటులో ఉంటానని సాధకబాధకాలలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని, సహకార అందిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ రామ్మోహన్ నేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి కొంపెల్లి బాలరాజు కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిగల రాజేందర్, ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు చింతల గుణధీర్నేత, కామారెడ్డి పట్టణ కార్యదర్శి బిట్ల యోగేష్ నేత తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ పోలీసుల జోరుగా తనిఖీలు



**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 03 :**
కామారెడ్డి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీ కారణంగా పట్టణ పోలీసుల పోలీసులతో పాటు ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. రైల్వే స్టేషన్, నిజాంసాగర్ చౌరస్తా, రామారెడ్డి చౌరస్తా, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పోలీసులు నిఘా పెంచారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నటువంటి వారిని వెంటనే అదుపులోకి తీసుకొని వారిపై చర్యలు చేపట్టాలని అంతేకాకుండా త్రిబుల్ రైడింగ్ అయినా డ్రైవింగ్ హెల్మెట్ లేకుండా, ఆర్టీవో పత్రాలు లేకుండా నడుపుతున్నటువంటి వారిపై కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పోలీసులు రోజు విస్తృత తనిఖీలు చేస్తూ పలు కేసులు నమోదు చేస్తున్నారు. ఈ మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోజుకు సుమారు పదుల సంఖ్యలో కేసులు అవుతున్నట్లు పోలీస్ సిబ్బంది తెలియజేస్తున్నారు. చాలామంది చుట్టుపక్కల గ్రామాల నుండి కామారెడ్డికి వచ్చి తమ పనులు ముగించుకొని మద్యం సేవించి తమ గ్రామాలకు తిరిగి ప్రయాణమయ్యే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో పట్టుబడుతున్నట్లు పోలీసులు తెలిపారు. మైన డ్రైవింగ్లో చాలామంది స్కూల్ పిల్లలతో పాటు కాలేజీ పిల్లలు లైసెన్స్ లేకుండా నడపడం వలన పోలీసులు ఆపి వారిని తనిఖీలు చేయగా వారి వద్ద ఎలాంటి లైసెన్సులు లేకుండా పత్రాలు లేకుండా విత్తౌట్ ఎలివెంట్ ప్రయాణం చేస్తున్నటువంటి వారిని చాలా మట్టుకు హెచ్చరించి అవసరమైతే కేసులు కూడా పెడుతున్నట్లు వారు తెలిపారు .ఇకపై మైనర్ డ్రైవింగ్ చేయొద్దని వారి యొక్క పేరెంట్స్ ను పిలిచి పోలీసులు మందలిస్తున్నారు. అయినప్పటికీ పేరెంట్స్ తమ పిల్లలకు టూవీలర్ వెహికిల్స్ ను ఇవ్వకూడదని పోలీసులు తెలియ జేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే తమ కుటుంబానికి నష మవుతుందని దృష్టిలో పెట్టుకొని సరిగా డ్రైవింగ్ రాని పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా వారి తల్లిదండ్రులు జాగ్రత్తతో లైసెన్స్ తో కూడిన 18 సంవత్సరాలు నిండి నా యువకులకు అన్ని విధాలుగా డ్రైవింగ్లో ప్రావీణ్యం ఉన్న వారికి మాత్రమే వాహనాలకు అనుమతి ఇవ్వాలని లేనియెడల ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదని వారు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.



## కౌంటింగ్ ఎజంట్ల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి భాణల.

**ఎల్లారెడ్డి, 03 జూన్, సూర్య మేజర్ న్యూస్ :**
నేడు లోకసభ ఎలక్షన్ కౌంటింగ్ జరగనున్న సందర్భంగా సంగారెడ్డిలోని సోమవారం రోజున ఎల్ యన్ కన్వెన్షన్ లో శిక్షణా తరగతులకు హాజరైన కౌంటింగ్ ఏజెంట్స్ ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి , జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ పెద్దోళ్ల గంగారెడ్డి , జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం, పార్లమెంట్ కన్వీనర్ రవి గౌడ్ , జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీజన్ వచ్చింది విత్తనాలు సరఫరా చేయండి

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన భారాస నాయకులు.

**సదాశివనగర్, జూన్ 3, సూర్య మెజార్ న్యూస్ :**
వర్షాకాలం ప్రారంభమైందని ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ విత్తనాలను వెంటనే అందిచాలని సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, రామారెడ్డి ఎంపీపీ నా రెడ్డి దశరథ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని ఒకపక్క వాతావరణ శాఖ ప్రకటిస్తుండగా ఇప్పటివరకు మండలంలో సోయాబీన్, వరి, మొక్కజొన్న విత్తనాలు అందుబాటులోకి రాలేవని రైతుల ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం దీనిపై స్పందించి మెట్ట ప్రాంతమైన సదాశివ నగర్, రామారెడ్డి మండలాల్లో వెంటనే సోయాబీన్ విత్తనాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆయా సింగిల్విండోల్లో అధికారులను అడిగితే ఇంతవరకు విత్తనాలు రాలేదని సమాధానం చెబుతున్నారని వర్షం పడితే వెంటనే సోయ విత్తనాలు వేసే సమయం ఆసన్నమైందని ఇప్పటివరకు విత్తనాలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు. ప్రభుత్వము రైతుల పట్ల సానుభూతితో ఆలోచించి వెంటనే విత్తనాలను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సోయాబీన్ తో పాటు వరి మొక్కజొన్న విత్తనాలను కూడా అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు పోతుల లింగారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, లింబాద్రి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు

భిక్కనూర్, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పార్టీ జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఉత్సవాలను ముగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పోరాటం వల్ల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు నాగర్తి భూమి రెడ్డి, మండల వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు అత్తిలి శ్రీనివాస్, పెద్ద మల్లారెడ్డి ఎంపిటిసి కోడూరి సాయ



గౌడ్, రామేశ్వర్ పల్లి మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, గుర్జకుంట మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, నాయకులు తక్కల్ల రవీందర్ రెడ్డి, జిల్లాల రవీందర్ రెడ్డి, పైతరి స్వామి, ఆశ రమేష్, స్వామి నాయకులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ

### మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

ఎల్లారెడ్డి, 03 జూన్ , సూర్య మేజర్ న్యూస్ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవున్ పల్లి 4వ వార్డు కు చెందిన రైతు సోమవారం తన పొలం వద్ద పురుగు మందు తాగి ఆత్మయత్నానికి పాల్పడ్డారు. గ్రామస్తుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ట్రస్ట్ అంబులెన్స్ లో కరీంనగర్ జిల్లా లోని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రికి తరలించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, సాయిబాబా గౌడ్, మహిపాల్, తదితరులు ఉన్నారు.



## వార్డ్ ప్రజలకు మంచినీరు సరఫరా చేస్తున్న

### వార్డు కౌన్సిలర్ రాజ మనీ గణేష్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 3 : పట్టణంలోని పలు వార్డ్స్ లో తీవ్ర నీటి ఇబ్బందులు ఉన్న దృష్ట 41 వ వార్డు లో తాగునీటికి తీవ్ర ఇబ్బంది ఉండడంతో ఆ వార్డు కౌన్సిలర్ రాజమణి గణేష్ తన సొంత డబ్బులతో ప్రజల యొక్క నీటి కష్టాలు తీర్చాలని ఉద్దేశంతో సేవా దృక్పథంతో తాత్కాలికంగా ప్రత్యేక ట్రాక్టర్ ద్వారా మంచినీటిని ట్యాంకర్ల ద్వారా కొనుక్కొని వచ్చి చేస్తున్నట్లు ఆ వార్డ్ కౌన్సిలర్ రాజమణి గణేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ వార్డులో త్రాగునీరు ఇబ్బంది తీవ్రంగా ఉండడంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు .గత 20 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్లు సరిగా పనిచేయకపోవడంతో మంచినీటి సరఫరా లో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నట్లు ఆయన తెలిపారు .దీంతో మున్సిపల్ నుండి ట్యాంకర్లు రాక నేనే ప్రత్యేకంగా వాడు ప్రజల కొరకు ప్రత్యేక ట్యాంకర్ ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తున్నట్లు ఆయన



తెలిపారు. త్వరలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు త్రాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

సదాశివనగర్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్ : సదాశివనగర్ మండలం ఉత్నూరు గ్రామానికి చెందిన కయ్యల రవి రైతు కు చెందిన గేదె విద్యుత్ షాక్ తో ఉదయం మృతి చెందింది. తన పంట పొలంలో ప్రమాదవశాత్తు బోర్ వద్ద విద్యుత్ తీగల తగిలి మృతి చెందిందని బాధితులు తెలిపారు. గేద విలువ సుమారు 80,000 వరకు ఉంటుందని తెలిపారు. అధికారులు స్పందించి రైతుకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరుతున్నారు.



## పాలిసెట్ లో మెరిసిన గిరిజన విద్యా కుసుమం

### స్టేట్ 13 వ ర్యాంక్ సాధించిన శేషాద్రి నాయక్

లింగంపేట్, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్ : పేదింటి రైతు కుటుంబంలో వెలిసిన విద్యకుసుమం శేషాద్రి నాయక్ ఇటీవల నిర్వహించిన పాలిసెట్ పరీక్షల్లో మెరిసి స్టేట్ 13 ర్యాంకు సాధించి పలువురి మన్ననలు పొందారు.కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం లోని మారుమూల తండా అయినా మాలోత్ తండాలో పేదింటి గిరిజన రైతు మోహన్ నాయక్ కుమారుడు శేషాద్రి నాయక్ చిన్నప్పటి నుంచి చదువులో ముందుండేవాడని మాలో తాండ వాసులు తెలిపారు.ఒకటో తరగతి నుంచి నాలుగో తరగతి వరకు వర్నిలోని మ్యాట్రిక్ పాఠశాలలో, ఐదువ తరగతి నుండి 10వ తరగతి వరకు కామారెడ్డిలోని శ్రీ సర్వతీ శిశు మందిర్ స్కూల్లో, ఇంటర్మీడియట్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్యభట్ట కళాశాలలో చదువుతూ పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్లో స్టేట్ 13 వ ర్యాంక్ సాధించి పలువురి మన్ననలు పొందారు.



## ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు, విక్రయిస్తున్న

### యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ఎల్లారెడ్డి, 03 జూన్, సూర్య మేజర్ న్యూస్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అమ్ముతున్నారని సమాచారం మేరకు, సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జీవదాన్ ప్రైవేటు పాఠశాలలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు తనిఖీ చేయగా పాఠశాలలో పుస్తకాలు కనిపించాయి. వెంటనే ఏబీవీపీ నాయకులు స్థానిక మండల విద్యాధికారి కి పాఠశాల పై చర్యలు తీసుకోవాలని సమాచారం ఇచ్చారు .ఆయన అందుబాటులో లేకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు వంశీ, శేఖర్, వెంకట్, సాయి కిరణ్, జాషువా, తదితరులు పాల్గొన్నారు.



## పాలీసెట్ లో మెరిసిన

## విజ్ఞాన్ ఉన్నత పాఠశాల విద్యార్థిని

భిక్కనూర్, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్: సోమవారం విడుదలైన పాలీసెట్ లో మండల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన ఏనుగు సిరివెన్నెల అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో బైపీసీలో 222 ర్యాంకు, ఎంపీసీలో 336 ర్యాంకులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కాగా విద్యార్థిని మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివింది. కాగా విద్యార్థిని సిరివెన్నెల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ తో పాటు విద్యార్థిని కుటుంబ సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు అభినందించారు.

